స్వర్గీయ వెంకట అప్పలనాయుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన

- సర్కారీ వైద్యం సామాన్యులకు అందుబాటులోకి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నిర్మాణనికి శంకుస్థాపన
- ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సామాన్య ప్రజానీకానికి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృఢ సంకల్పమని, ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆదివారం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ముందుగా రూ.17.5 లక్షల నిధులతో వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ను స్పీకర్ తమ్మినేని సీతారాం చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం సుమారు రూ.2 కోట్ల 30 లక్షల నిధులతో స్వర్గీయ కిల్లి వెంకట అప్పలనాయుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ ఆసుపత్రి భవనానికి రెండు కోట్లు విలువ చేసే ఎకరం భూమిని సరుబుజ్జిలి మాజీ ఎంపీపీ కె వి జి సత్యనారాయణ వితరణ చేసారని, కనుక స్థలదాత తండ్రి పేరుతో ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివి అని స్పష్టం చేశారు. సర్కారీ వైద్య సేవలు సామాన్య ప్రజానీకానికి విరివిగా అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా వైద్య సిబ్బంది ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ వైపు అడుగులు వేయాల్సిందేనని అన్నారు. ప్రభుత్వ వైద్య రంగం ఆమదాలవలస నియోజకవర్గంలో విస్తృతమైన సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సాయశక్తులా కృషి చేస్తానని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి రమాదేవి కుమారుడు కిల్లి వెంకటేష్ మాట్లాడుతూ తాత గారి పేరు మీద ప్రాథమిక వైద్యశాల నిర్మించడం నాన్నగారి కల అని, ఆ కలని నిజం చేసి కార్యరూపంలోకి తెచ్చినటువంటి శాసనసభాపతి తమ్మినేని కి కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు ఆరోగ్య కేంద్రం ప్రారంభం మరియు నూతన కేంద్రానికి శంకుస్థాపన చేయడం గర్వంగా ఉందని, మా తాతలు, తండ్రులు ప్రజా సేవాకె మొదటి ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. అనంతరం స్వర్గీయ కిల్లి వెంకట అప్పలనాయుడు కుమారుడు మాజీ ఎంపీపీ కెవిజి సత్యనారాయణ మాట్లాడుతూ మా తాత గ్రామంలో పాఠశాల నిర్మాణానికి భూదానం చేశారని, మేము, మా అన్నదమ్ములం కలిసి, మా కుటుంబంతో సంప్రదించి నాన్నగారి పేరు మీద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నా గ్రామ ప్రజల కోసం నిర్మించాలనుకున్నామని అన్నారు. ఆ మహోన్నత కార్యక్రమానికి మా ఆప్తులు, మన రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం కృషి నేడు మనం ప్రారంభిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అని అన్నారు. అలాగే భవన నిర్మాణానికి పూర్తి అనుమతులు వచ్చిన ఆరు నెలల్లోగా నూతన భవనాన్ని నిర్మించి ప్రజలకు అందజేసే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకి సీతారాం ఎప్పుడు ముందుంటారని, ప్రతి విషయంలోనూ నాకు చేదోడుగా ఉంటూ నన్ను ముందుకు నడిపిస్తున్నటువంటి తమ్మినేని కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి యం & హెచ్ ఓ బొడ్డేపల్లి మీనాక్షి, ఆర్డిఓ బొడ్డేపల్లి శాంతి, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, స్థానిక నాయకులు ఎంపీపీ కే వి జి సత్యనారాయణ, బూర్జ ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, పొందూరు ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జడ్పీటీసీలు సురవరపు నాగేశ్వరరావు లోలుగు కాంతారావు, బెజ్జీపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, పప్పల రమేష్, ఖండాపు గోవిందరావు, పిఎసి ఎస్ అధ్యక్షులు కోవిలాపు చంద్ర శేకర్, జె కె వెంక బాబు, అధికారులు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలాసలో ఆస్తి విలువ పెరగాలి : రాష్ట్ర మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస/కాశీబుగ్గ : ఎవరు అడ్డంకులు సృష్టించి, ఎమోషనల్ చేసిన పలాసలో ఆస్తి విలువ పెరగాలని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 18,19,20 వార్డులో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గలో ఒకరు కొన్న భూమిని ఒంకొకడు కోనేస్తాడని, పలాసలో భూముల విలువ రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. ఎకరా భూమి ఉన్న వాడు కోటీశ్వరుడని, భూముల విలువ పెరగాలని, ఆకాంక్షించారు. అమరావతి రాజధానిలో భూముల విలువ గతంలో పెరిగిందని, రాజధాని ఏర్పాటు కాకపోవడంతో రేట్లు విలువ తగ్గిపోతున్నాయని, ఆ ప్రాంత రైతులు వాపోతున్నారని గుర్తు చేశారు. పలాసలో ఆస్తి విలువ పెరగాలని, ప్రతి ఒక్కరు లక్షలాధికారి అవ్వాలని , ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. దేశంలో సెంట్ భూమి ఇళ్ల స్థలాలకు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఒక్కరేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పొందుతున్న వారు రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ గెలిచేందుకు దోహద పడాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వలన పేదలకు మంచి జరిగిందా లేదా ప్రశ్నించే వారికి సరైన సమాధానం చెప్పాలని కోరారు. ఎవరికైనా పథకాలు అందకపోయినా తెలియ జేయాలని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు భవానీ, బల్ల శ్రీనివాసరావు, సంతోష్, బడగల బల్లయ్య, వైసీపీ పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలంలు పాల్గొన్నారు.

మందసలో : వైసీపీ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని వైస్ ఎంపిపి సీర ప్రసాద్ అన్నారు. ఆదివారం మండలం జిల్లుండలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ అందిస్తున్న సేవలు, పాలన గురించి వివరించారు. ఇంటింటికి స్టిక్కర్లు అంటించి లబ్ధిదారుల మొబైల్ నుంచి ప్రభుత్వం కేటాయించిన నెంబరుకు మిస్సిడ్ కాల్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సచివాలయం మండల కన్వీనరు చింతాడ గణపతిరావు, సర్పంచ్ చింతాడ కావ్య, చింతాడ బాబ్జి, తలగాన యర్రయ్య, డొక్కరి పాపారావులు పాల్గొన్నారు.

కొమనాపల్లి వీధి రోడ్డు ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు : కొమ్మనాపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా చెరువులు తలపించే విధంగా రహదారులు మారాయి. అనేక దఫాలుగా ఆ గ్రామ సర్పంచ్ కనును సీతారాంతో పాటు గ్రామస్తులు కలిసి పలువురు నేతల దృష్టికి తీసుకెళ్లి ఫలితం లేకుండాపోయింది. చివరకు శుక్రవారం ఆ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ స్వయంగా పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కోటబొమ్మాళి మండలం దంతవరకు వయా జమచక్రం మీదుగా రహదారికి నిధులు మంజూరైనందున త్వరలో రహదారి పనులు జరుగుతాయని, ఆ సమయంలో ఇక్కడు పూర్తిస్థాయిలో ఈ సమస్యను పరిష్కరిస్తామని ఇంజనీరింగ్ అధికారులు శాసనసభ్యులకు వివరించారు.

ఆ రహదారి కోసం రచ్చరచ్చ!

సోషల్ మీడియాలో మండిపడుతున్న సిటిజన్లు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం పొత్రఖండ పంచాయతీ జగతికేశుపురం వెళ్లే రహదారి అత్యంత అధ్వాన్నంగా ఉంది. దశాబ్దాలు గడచినా పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా చిన్నపాటి వర్షానికి కూడా ఆ రహదారి బురద మయమై ప్రజలకు తీవ్ర ఇక్కట్లు కలిగిస్తుంది. అడుగడుగునా గోతులతో నడవడానికి కూడా వీల్లేకుండా అత్యంత దయనీయంగా ప్రతిఏటా ఈ రహదారిని పాలకులు సందర్శించడం, అదిగో ఇదిగో అంటూ ప్రకటనలు ఇవ్వడం, అక్కడితో ఊరుకోవడం మినహా ఇప్పటికీ దీన్ని అభివృద్ధి చేసే నాథుడు లేకపోవడంతో ఆ ప్రాంత వాసులు పాలకుల తీరుపై తీవ్రంగా మండి పడుతున్నారు. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికగా ఇదే రహదారి తీరుపై సిటిజన్లు ఘోరంగా కామెంట్‌లు చేస్తూ రచ్చ రచ్చ చేయడం చర్చనీయాంశంగా మారింది. మండలానికి చెందిన పాలకులతోపాటు నియోజకవర్గ, జిల్లాస్థాయి పాలకులు దీన్ని పట్టించుకోకుండా తమ అశ్రద్ధను చాటుకుంటున్నారని ఎన్నికల్లో మాత్రం ఈ ప్రాంతం గుర్తుకొస్తుందని పేర్కొంటున్నారు. ఇదే ప్రాంతం నుంచి అధికారపార్టీకి ఈఎన్నికల్లోను ప్రజలు భారీ మెజార్టీతో పాలకులను గెలిపిస్తున్నప్పటికి వారు మాత్రం ఈరహదారిని విస్మరించడం దురదృష్టకరమని పలువురు వాపోతున్నారు.

పోరాట యోధుల జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిస్తాం... - సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన కమ్యూనిస్ట్ అగ్రనాయకులు, భూపోరాటాయోధులు చంద్ర రాజేశ్వరరావును నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి పిలుపు నిచ్చారు. భూ పోరాట యోధుడు, కమ్యునిస్టు అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు 29 వ వర్ధంతిని స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పతానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు జీవితం ఎంతో మందికి ఆదర్శవంతంగా నిలిచిందని తెలిపారు. ఎన్నో భూపోరాటాలు చేసి పేదలకు భూములు పంచి పెట్టారన్నారు. తన ఆస్తిని మొత్తం పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి అని జీవితాంతం పేదల పక్షాన నిలిచిన కమ్యునిస్టు అని, జాతీయ కార్యదర్శి గా పనిచేశారన్నారు. ధనిక పేద అని తారతమ్యాలు లేని సమాజం నిర్మాణం కోసం ఆయన ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించి మనం పేదల పక్షాన నిలిచి పోరాటాలు చెయ్యాలని అప్పుడే మనం ఆయనకు ఇచ్చిన ఘనమైన నివాళి అన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమసమాజం నిర్మాణం లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, వీధి విక్రయదారుల సంఘం నాయకులు పట్టా ప్రసాద్, ఇస్మఫ్ జిల్లా కార్యదర్శి జి వి నాగభూషణరావు, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి కిల్లాన సూరన్నాయుడు, లక్ష్మీ,గొలివి నర్సునాయుడు, పల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో మరింతగా రాణించాలి : జెడ్పీటీసీ

విశాలాంధ్ర-సోంపేట : ఇటీవల నెల్లూరులో ఫ్లోర్ కర్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి జూనియర్ ఫ్లోర్ కర్లింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో గోల్డ్‌మెడల్ సాధించిన మామిడిపల్లి గ్రామానికి చెందిన లండ కిరణ్‌కుమారి జాతీయ స్థాయిలో మరింతగా రాణించాలని జెడ్పీటిసి తడక యశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు అభినందించారు. కిరణ్ కుమారిని ఆదివారం మామిడిపల్లిలో దుశ్శాలువ కప్పి సత్కరించి అభినందించారు. త్వరలో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో మామిడి పల్లితో పాటు సోంపేట మండలం పేరు ప్రఖ్యాతలు మారుమ్రోగించాలని అన్నారు.

గ్రీన్ ఫీల్డ్ పోర్టును జాయింట్ కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలం మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టును జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ కుమార్ ఆదివారం పరిశీలించారు. మూలపేట పోర్టు నిర్మాణానికి ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహిస్తారన్న సమాచారంతో, జాయింట్ కలెక్టర్ మూలపేట, రాజాపురం గ్రామాల్లో ఉన్న పొలాలను, ప్రభుత్వ, ప్రయివేటు భూములు పరిశీలించారు. ఆయనతోపాటు టెక్కలి సిఐ చంద్రమౌళీశ్వరరావు, సంతబొమ్మాళి తాసిల్దార్ చలమయ్య, ఆర్ఐ చంద్రమౌళితో పాటు రెవెన్యూ అధికారులు ఉన్నారు.

జనసేన దీక్ష భగ్నం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పట్టణంలో పాటు మండలంలో రత్తకన్న తేలుకుంచి హరిపురం కొలిగాం బొడ్డబడ మునిబద్ర మండపల్లి తదితరు గ్రామాల ప్రజలకు నిరంతరం ఇబ్బందికరంగా ఉండే సమస్య పరిష్కారం కోరుతూ జనసేన నిర్వహించ తలపెట్టిన ధర్నాను పోలీసులు భగ్నం చేశారు. ఇచ్ఛాపురం రైల్వే నార్త్ క్యాబిన్ వద్ద ఉండే ఎల్సీ గేట్ నిర్వహణతో ప్రజల రాకపోకలకు అంతరాయాలు కలుగుతుండటం చాలాసార్లు అత్యవసర పరిస్థితిలో రోగులను తరలించడానికి కూడా అవస్థలు తప్పని స్థితిలో ప్రజలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అండర్‌పాస్ లేదా ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టాలని తద్వారా అక్కడి సమస్యకు పరిష్కారం చూపాలని చాలా ఏళ్ళ నుంచి ప్రజలు కోరుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ ఇదివరకే జనసేన కురగా రైల్వే డివిజన్ అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతో ఆదివారం మహాధర్నాకు పిలుపునిచ్చింది. జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ దాసరి రాజు ఆధ్వర్యంలో ధర్నాకు పూనుకొనడంతో పట్టణ పోలీసులు జనసేన కన్వీనర్‌తోపాటు రోకళ్ళ భాస్కరరావు, కలియ గౌడోలను ఉదయం 7గంటలకు వారి వారి ఇళ్ల వద్ద నిర్బంధించి పోలీస్ స్టేషన్ తరలించారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైపల్లి ఈశ్వరరావు, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగుల హరి బెహరా, సంతోష్ మహారాణ, ఢిల్లీ బిసోయి లతో పాటు పలువురు మహిళలు, సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ చేరుకుని తమ నాయకులను విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. దాంతో స్థానిక పోలీసులు పలాస డిఎస్పి రైల్వే డిఎస్పీలతో ఆన్లైన్ సమావేశాన్ని నిర్వహించి చర్చించారు రైల్వే గేట్ సమస్య పరిష్కరించేలా ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్తామని సర్ది చెప్పారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడిచిపెట్టారు. జనసేన సైన్యం మరోసారి ఇదే విషయమై రైల్వేస్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించి వీలైనంత త్వరగా ఎల్సీ గెట్ సమస్య పరిష్కారం జరపాలని అభ్యర్థించారు.

నవధాన్యాలు సాగుతో భూసారం పెరుగుదలకు దోహదం

విశాలాంధ్ర-కవిటి : నవధాన్యాలు సాగు చేయడం ద్వారా భూసారం పెరుగుదలకు దోహదపడుతుందని మాస్టర్ ట్రైనర్ సత్య నారాయణ రైతులకు సూచించారు. ఈమేరకు ఆదివారం మండలంలోని శిలగాం గ్రామంలో నవధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం నవధాన్యాల సాగుకు అనుకూలంగా ఉందన్నారు.30 రకాల విత్తనాల సాగుకు రైతులు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.ఈ సందర్భంగా రైతుకు పోకల గణపతి,రామస్వామి తో నవాద్యనాలు సాగుకు సిద్ధం చేయించారు. ప్రధానంగా పంటకు నవధాన్యాలు సాగు చేయాలని రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల యాంకర్ లోహిదాస్, తులసయ్య, ఐసిఆర్పి సుహాసిని,రైతులు పాల్గొన్నారు.

కోటపాడులో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం కోటపాడు పంచాయతీలో జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని మండల వైకాపా కన్వీనర్ కోటపాడు సర్పంచ్ ప్రతినిధి కోత సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మృతిచెందిన ఎనర్జీ అసిస్టెంట్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని పెద్దకర్రివానిపాలెం గ్రామం వద్ద విద్యుత్ పనులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో బెజ్జిపుట్టుగ గ్రామ సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ శివంగి వాసు మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు మృతుడి కుటుంబ సభ్యులకు తనవంతుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ నగదును బొరివంక గ్రామానికి చెందిన ఉద్దానం యూత్ క్లబ్ అధ్యక్షులు యల్.దీనబంధు,పలాస టెక్కలి డివిజన్ సచివాలయ ఉద్యోగ సంఘ అధ్యక్షులు పోల్లయి అశోక్‌ల ద్వారా అందజేశారు. జిల్లాలో విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ ఉంటారని నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు తెలిపినట్లు వారి ఇరువురు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బడే రామకృష్ణా, దేవరాజు,గ్రామ కులాధికారి దుర్యోధన, హనుమంతరావు,ఏకంబర్,పాపారావు,రాము, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ప్రజలకు సంతృప్తి : ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటి : సంక్షేమ పథకాలు అందించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందరికీ సంతృప్తి కలిగించారని అదే ప్రస్తుతం ఇంటింటా కనిపిస్తుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని బెలగాం పంచాయతీ, జాడుపుడి ఆర్ఎస్ గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు అందుతున్న లబ్ధిదారులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పి ఎం తిలక్, సచివాలయ కన్వీనర్స్, గృహ సారథులు, గ్రామ పెద్దలు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కవిటిలో : మండల కేంద్రమైన కవిటి సచివాలయం రెండు పరిధిలో గల గొండ్యాల పుట్టుగ గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీ పూడి నీలాచలం, జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

జగతిలో... జగతి గ్రామంలో స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాదరావు,వైస్ ఎంపీపీ పూడి నేతాజీ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు బాబురావు, గోపాలకృష్ణ భావన రవి, పోల్లాయి మన్మధరావు, పూడి లోకనాథం, భావన నూకరాజు, రాజేష్, పులకల సాగర్, వాలంటీర్లు, గృహసారథులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కపాసుకుద్ది... జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కపాసు కుద్ది పంచాయతీలో లీగల్ సెల్ కన్వీనర్ పులకల శ్రీరాములు ఆధ్వర్యంలో ఆ నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తడక పార్వతి, గృహసారథులు ఎర్ర కూర్మారావు, బొర్ర చలపతి, ఎర్ర పద్మ, దున్న జయశ్రీ, వాలంటీర్స్ పాల్గొన్నారు.

ముమ్మరంగా మా నమ్మకం- మా భవిష్యత్తు జగనన్నే

విశాలాంధ్ర-హిరమండలం : ఆదివారం మండలంలోని కొండ రాగోలు, చొర్లంగి, సుభాలయ, అంబావిల్లి, పాత హిర మండలం, గులుమూరు, దుర్బలాపురం, ఎం ఎల్ పురం, భగీరధిపురం, పింద్రు వాడ, ఆవలింగి, కల్ల ట తదితర గ్రామాల్లో పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణల సారద్యంలో ఇంటి ఇంటికి వెళ్లి జగన్ నన్న స్టిక్కర్ లను అంటించి సెల్ ఫోన్ నుంచి సీఎం జగన్ కు మిస్డ్ కాల్ చేయించారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంచి మనసున్న దార్శనికుడు, పరిపాలనాధ్యక్షుడు ప్రజల జీవితాల్లో ఎన్ని గుణాత్మక మార్పులు తీసుకురాగలడో చెప్పడానికి ఏపీ ప్రజలే ప్రత్యక్ష ఉదాహరణ. చేయి పట్టుకుని మాటివ్వడమే కాదు, ఆచేయి వదలకుండా నడిపిస్తున్నాడు నాయకుడు యువతీ యువకులు, శ్రామికులు, రైతులు, దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు... ఇలా అన్ని వర్గాల ప్రజల జీవితాల్లోనూ మును పెన్నడూ చూడని మార్పులు. జీవితానికి భరోసా, జీవనోపాధికి భరోసా దక్కాయి. తరతరాలుగా పేదరికానికి చిరునామాలుగా ఉన్న నిరుపేదల ఇళ్లు అభివృద్ధికి ఆనవాళ్లుగా మారు తున్నాయి. నాలుగేళ్లలోనే నవవసంతాలు పూయించాడు కాబట్టే ఆయన అందరి 'నమ్మకం' అయ్యాడు. ఆయనే తమ భవిష్యత్తు అని వాళ్లంతా బల్లగుద్దిమరీ చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎంపీటీసీలు, గ్రామ వాలంటీర్లు, సచివాలయకన్వీనర్‌లు, గృహ శారదులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబెర్ లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం,దండుగోపాలపురము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు ఉన్నత పాఠశాలలు, రెండు ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 53 విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. అంబెద్కర్ ఆశయ సాధన సమితి కన్వీనర్, కుప్పిలి కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.జానక రామయ్య మాట్లాడుతూ, ఇటువంటి వ్యాసరచన కార్యక్రమానికి మాపాఠశాల వేదిక కావటం సంతోషంగా ఉందని, ఇటువంటి వ్యాసరచన పోటీలవలన విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందు తుందని, పోటీతత్వం అలవడుతుందని అన్నారు. పాల్గొన్న విద్యార్థులకు అంబేద్కర్ జయంతి రోజు జ్ఞాపికలు, బహుమతులు అందజేయటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, భవాని, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు, మార్కండేయులు, కృష్ణవేణి, సిఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, శివ పాల్గొన్నారు.

పూరీజగన్నాధవడ్డి పండా కులానికి సంక్షేమ పథకాలు అందచేయాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : జిల్లాలోని పూరి జగన్నాధ వడ్డి పండా కులానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటం లేదని, పూరి జగన్నాధ వడ్డి పండా కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, పండిత గోవిందరావు, ఉపాధ్యక్షులు, పండిత రాంబాబు అన్నారు. ఆదివారం పట్టణంలో విలేకరి కాలనీలో సంఘం ప్రతినిధి, ఎం.జి.ఎస్.రామచంద్రరావు ఆధ్వర్యంలో పూరి జగన్నాధ వడ్డి వండా కుల సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు, పండిత గోవిందరావు, పండిత రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో ఇఛ్ఛాపురం, సోంపేట, తలతంపర, మందస, పాతపట్నం తదితర మండలాల్లో ఇంటి పేర్లు కులం పేరుగా వున్నందుకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయటం లేదని తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి స్పందించి, మా కులానికి కులధ్రువీకరణ పత్రాలు అందచేయాలని కోరారు. అనంతరం జరిగిన సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలలో గౌరవాధ్యక్షులుగా, పండిత వేంకటేశ్వర పాణిగ్రాహి, అధ్యక్షు లుగా, పండిత గోవిందరావు, ఉపాధ్యక్షులుగా, పండిత రాంబాబు, కార్యదర్శిగా, ఎం.జి.ఎస్. రామచంద్ర రావు, ఉప కార్యదర్శిగా, అంతర్యామి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, గణేష్ పాణిగ్రాహి, పండిత వేణు, ఎం.గోవిందరావు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

అనాధ పిల్లల చదువులకు ఆసరా : విద్యా సంక్షేమ అధికారి కూర్మారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : సమాజంలో 18 ఏళ్లలోపు బాల బాలికలకు రక్షణ, సంరక్షణ కల్పించాల్సిన తల్లిదండ్రులను దురదృష్టవశాత్తు కోల్పోయి నిరాదరణకు గురై, నిరాశ్రయులైన అనాధ పిల్లల చదువులకు ప్రభుత్వమే ఆసరా కల్పిస్తూ మిషన్ వాత్సల్య పథకం ద్వారా అర్హులకు నెలకు 4వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మండల విద్యా సంక్షే మాధికారి ఏ.పి.ఎం. పైడి కుర్మా రావు తెలిపారు. గ్రామాలలోగాని, పట్టణ మురికివాడల్లో గాని, ఈ విధమైన తల్లి దండ్రుల నిరాదరణకు గురై, ఇతర కుటుంబ సభ్యుల వద్ద ఆశ్రయము పొందుతున్న పిల్లలను గుర్తించి ఈనెల 15వ తేదీలోగా మహిళా శిశు సంక్షేమశాఖ వారికి దరఖాస్తు సమర్పించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ,వాలంటీర్లు స్వయం శక్తి గ్రామఐక్య సంఘం సభ్యులు, వి.వో.ఏ. లు, ఐసిడిఎస్ ఆశా వర్కర్లు, తదితర ఫీల్డ్ సిబ్బంది తమ పరిధిలో లేదా తమ దృష్టికి వచ్చిన ఈ విధమైన అర్హత గల పిల్లలను గుర్తించి వారు దరఖాస్తు చేసు కోవడానికి అవసర మైనట్లు సహకరించాలని కోరారు. గ్రామాలలో కుటుంబాన్ని పోషించు కోలేక, పిల్లలను చదివించుకో లేని వితంతువులు, విడాకులు తీసుకున్న వారు లేదా భర్త నిరాదరణకు గురై విడిగా జీవిస్తున్న కుటుంబాలు, కోవిడ్ లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాలవల్ల తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబ సభ్యులు, శారీరకంగా సమర్థత కోల్పోయి కుటుంబ పోషణ చేయలేనివారి పిల్లలు, బాల కార్మికులు, హెచ్ఐవి బాధితులు, దివ్యంగులు, హింస దోపిడీకి గురైన వారు అర్హులని వివరించారు. సమర్పించాల్సిన ధృవీకరణ పత్రాలు జనన ధ్రువీకరణ, ఆధార్ కార్డుల వివరాలు, తల్లి లేదా తండ్రి మరణ ధ్రువీకరణ పత్రం, విడాకులు లేదా విడిగా జీవిస్తున్నట్లు వీఆర్వో ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, స్కూల్ స్టడీ సర్టిఫికెట్, బ్యాంకు ఖాతా, ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు నకళ్ళను మహిళా శిశు సంక్షేమ అధికారి వారికి సమర్పించవలెనని వివరించారు.

నేడు దివ్యాంగుల ధర్నా

విశాలాంధ్ర-టెక్కలి : దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి-ఐఎన్‌డిఐఎ) ద్వారా శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు ఆవుల వేణుగోపాల్ అధ్వర్యంలో టెక్కలి ఆర్డీవో అఫీసులో నేడు ఉదయం 9 గంటలకు దివ్యాంగుల ధర్న జరుగునని టెక్కలి మండల అధ్యక్షుడు పువ్వల చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు. ప్రతి దివ్యాంగులకు నెలకు 6000 వేల రూపాయలు పెన్సెన్ ఇవ్వాలని గవర్నమెంట్ తెలియచేయటకు దివ్యాంగుల ధర్న నిర్వహిస్తున్నామని. ప్రతి దివ్యాగులు టెక్కలి ఆర్డీవో పీసుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

'స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్' జాతీయ కార్యదర్శిగా డాక్టర్ జి.రాజేశ్వరరావు

విశాలాంధ్ర-పాతపట్నం : బలవన్మరణాలు లేని భారతదేశాన్ని నిర్మించాలని, అందుకు యువత ఆలోచన విధానంలో సమగ్ర మార్పు తీసుకురావాలని స్పందన ఈడ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ స్థాపించబడింది. ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ ఈదా శామ్యూల్ రెడ్డి ఏకైక కుమార్తె ఉన్నత చదువులు చదువుతూ కొన్ని పరిస్థితుల వలన తనువు చాలించారు. ఆ దుర్ఘటనతో తన కంట కారిన కన్నీళ్ల ఏకంటా కారకూడదని ఈ ఫౌండేషన్ స్థాపించారు. ఫౌండేషన్ స్థాపన అనంతరం ఆత్మహత్య ఆలోచనలపై చాలా మంది యువతీ యువకులను కౌన్సిలింగ్ ద్వారా రక్షించటం జరిగింది. సమాజంలో ఉన్న అనేక పోకడలకు భావోద్రేకాలు మూలమని భావోద్రేకాలు, మానసిక ఒత్తిడులు నియంత్రించడంలో మానసిక శాస్త్రవేత్తల పాత్ర ఎంతో కీలకమైన భావించి 'సైకలాజికల్ రీసెర్చ్ అండ్ వెల్నెస్ కేంద్రాన్ని' స్థాపించుటకు శంకుస్థాపన ఇటీవల జరిగింది. పాతపట్నానికి చెందిన మానసిక శాస్త్ర నిపుణుడు డాక్టర్ జి. రాజేశ్వరరావు నైపుణ్యతను, సామర్థ్యాన్ని గుర్తించి వారికి ఈ కీలకమైన జాతీయస్థాయి పదవికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి రాజేశ్వరరావు మాట్లాడుతూ వాల్మీకి శోకం శ్లోకం అయితే డాక్టర్ శామ్యూల్ రెడ్డి కుటుంబ శోకం స్లోగనై 'లైఫ్ ఈజ్ ప్రేషియస్ వాల్యూ ఇట్' జీవితం చాలా విలువైనదని గమనించాలి, గ్రహించాలి అనే నినాదంగా మారింది. నేటి యువత జీవిత అర్థాన్ని, పరమార్థాన్ని గ్రహించేలా లక్షల మందికి అవగాహన సదస్సులో నిర్వహించారు. భారతదేశంలోనే కాకుండా సింగపూర్, మలేషియా, హాంకాంగ్, దుబాయ్ వంటి విదేశాల్లో కూడా అవగాహన సదస్సులు నిర్వహించబడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కూడా సంయుక్తంగా మహిళా సాధికారిత కోసం సభలో అనే కార్యక్రమాలు ఆంధ్ర రాష్ట్రం ముందు నిర్వహించారు. జీవిత పాఠాలని అనుదిన అనుభవాలని, మానసిక శాస్త్రవేత్తల ఆలోచనలని పుస్తకాల రూపంలో ముద్రించి సరికొత్త పార్టీ అంశాలుగా నేటి యువతకు అందిస్తుందీ ఈ ఫౌండేషన్. డాక్టర్ రాజేశ్వరరావు బహుభాషా నైపుణ్యతతో మానసిక శాస్త్ర పరిజ్ఞానంతో అకుంఠిత దీక్ష పట్టుదలతో ఫౌండేషన్ ద్వారా దేశంలో గల యువతకి సేవలు అందించటం పాతపట్నం ప్రాంతానికే గర్వకారణమని డాక్టర్ కే.చక్రపతి. విశ్రాంత అధ్యాపకులు తూలుగు తిరుపతి రావు,డాక్టర్ ఆర్. మల్లికార్జునరావు గ్రంథాలయ అధికారి కాళ్ల రాజు, పెద్దింటి అప్పారావు, డాక్టర్ జి. వేణుగోపాలరావు, ఈ ప్రాంత ప్రముఖులు అభినందించారు.

ఒక్కరోజులో కోటీశ్వరులు అవ్వాలని మోసపోతుంటారు

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా రిసోర్స్ పర్సన్ డా.బలరాంరెడ్డి

విశాలాంధ్ర-పలాస : అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని కోరిక, రాత్రికి రాత్రి కోటీశ్వరులు అవ్వాలని తప్పుడు ఆలోచనతో అనేకమంది మోసపోతూ మోసాలు చేస్తూ జీవితాలను చిద్రం చేసుకుంటున్నారని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) రిసోర్సు పర్సన్ డాక్టర్ బోర బలరాంరెడ్డి అన్నారు. ఆదివారం పలాసలో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో విద్యావాహిని కళాశాల కంప్యూటర్ ల్యాబ్‌లో ఫైనాన్సియల్ వర్క్ షాపు నిర్వహించారు. కార్యక్రమంలో సెక్యూరిటీ అండ్ ఫైనాన్స్ బోర్డు ఆఫ్ ఇండియా తరుపున శ్రీకాకుళం జిల్లా రిసోర్సు పర్సన్ డాక్టర్ బోర బాలరాంరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వ్యాపారులకు, ఉద్యోగులకు, నూతన వ్యాపారవేత్తలకు ఆర్థిక పరమైన శిక్షణ, ఆర్థిక పురోగతి, ఆర్థిక విద్యపై రెండు గంటలు వర్క్‌షాపు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీల విషయంలో ముందు జాగ్రత్తగా ఉండాలని, పెట్టిన మదుపునకు ఇంట్రెస్ట్ కంటే కార్పస్ ఇంట్రెస్ట్ వచ్చే విధంగా చూసుకోవాలని, అప్పుడే అధిక లాభాలు వస్తుంటాయని అన్నారు. క్రెడిట్ కార్డులు వాడకాలికి దూరంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలు ఎన్ని జరుగుతున్నా ఇంకా ఎక్కడో మోసపోతున్నారని, అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పొదుపు కుటుంబాలకు అండగా ఉండాలంటే టెర్మ్ పాలసీలు తీసుకొని మరణం అనంతరం కుటుంబానికి అండగా నిలవవచ్చునన్నారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాలరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటమోహన్, విద్యా వాహిని కళాశాల ప్రిన్సిపాల్ పైల తిరుమలరావు, బత్తిని ఓంకార్, కిశోర్‌కుమార్ పాత్రో, అంబలి కృష్ణారావు, మన్మధరావు, ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, బి.సి వెల్ఫేర్ అధికారి ఉపేంద్ర, బ్యాంక్ అధికారి చిన్నాచారి, యుటిఎఫ్ అధ్యక్షులు టి.ఆప్పారావు, రుషికేశ్వరరావు, గ్రీన్ కార్యదర్శి బందావు తిరుమలలు పాల్గొన్నారు.

ఆదివాసీల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలి

ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : గిరిజన ఆదివాసి ఓట్లతో ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలిచిన ప్రజాప్రతినిధులు వారి వారి ఎమ్మెల్యే, ఎంపీ పదవులకు రాజీనామా చేయాలని ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు మడకం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మెలియాపుట్టి మండలం, పెద్దమడి కాలనీలో ఆదివారం రాంజీ గోండ్ వర్ధంతి కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సేన రాష్ట్రధ్యక్షులు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల రాజకీయాలు జరుగుతున్నాయని, బోయ, వాల్మీకిలను ఆదివాసి తెగలలోకి కలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆదివాసీ లీగల్ సెల్ న్యాయవాది కె.రవి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో గిరిజన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు బోయ, వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేర్చే తీర్మాన ప్రక్రియలో వెతిరేకించకుండా తీర్మానంపై సంతకలు చేసి గిరిజనులకు అన్యాయం చేశారన్నారు. ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం పాపారావు మాట్లాడుతూ ప్రతీ ఇంటిపై ఆదివాసీ జెండా ఎగరావేయాలని అన్నారు. ఆదివాసీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరహాల కృష్ణారావు మాట్లాడుతూ ఆదివాసీల రిజర్వేషన్ ప్రక్రియ పట్ల అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీగా ముందుకు వెళ్తూ మమ్మల్ని నట్టేట ముంచేయన్నారు. ఆదివాసీ గిరిజన చైతన్య వేదిక జిల్లాధ్యక్షులు సవర చొక్కారావు మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలంతా కులరాజకీయ పార్టీలను వీడి ఆదివాసీ జెండా పట్టి, మన ఓటు మనకోసం అని నినాదం చేసారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి లక్ష్మిపురం కిరణ్, జేఏసీ జిల్లా అధ్యక్షులు సవర రాంబాబు, పెద్దింటి నేపాల్, బి.రామారావు, ఎస్.కోదండరావు, వై.రాజారావు, ఐ.నారాయణ, ఎస్. మొఖలింగం, జె.సంజీవరావు, ఎస్.జగన్, ఎస్.గణేష్, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్న

రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : మండలంలోని డొంకలబడవంజ, క్రిష్ణాపురం, కుసుమలపాడు గ్రామంలో ఆదివారం రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పర్యటించి మానమ్మకం నువ్వే జగనన్న అంటూ వైసీపీ నాయుకులు, గ్రామస్థులు, వాలంటీర్లతో మా భవిష్యత్తు నువ్వే అంటూ సాగించారు. ఈసందర్భంగా మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీ ఇంటికి గృహ సారథులతో వెళ్లి సీఎం జగనన్న అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నదీ లేనిది తెలుసుకుని 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు గెలిపించేలా ఓట్లు వేయించాలని కోరారు.మాట మీద నిలబడే వ్యక్తిగా ఇప్పటికి జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ 99శాతం పార్టీలకతీతంగా నెరవేర్చారని శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో కాగితపల్లి అర్జునరావు, బైరి ఆనందరావు, బుక్క చంద్రరరావు, వాసు, పైల తవిటినాయుడు, గంగు దుర్గారావు, గెదేల లీలాంద్రి, విశేశ్వరరావు, మనోజ్, తిరుపతిరావు, సత్యన్నారాయణ, ప్రసాదు, శ్రీను, సింహాచలం, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

మానవసేవయే మాధవ సేవ

- ఆద్యాత్మిక సేవలో ఏఎస్పీ విఠలేశ్వర్

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మానవ సేవే మాధవ సేవని నమ్మిన సత్యసాయి అనేకమందికి మార్గదర్శకంగా నిలిచారని ఏఎస్పి తిరుపతి పాండురంగా విఠలేశ్వర్ కొనియాడారు. మెళియాపుట్టి మండలంలోని మారుమూల ప్రాంతాల్లో గల గిరిజన గ్రామమైన ఆంపురం గ్రామంలో ఆదివారం నాడు జరిగిన ఆద్యాత్మిక సేవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆంపురం గిరిజన గ్రామంలో జరిగే ఈ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమానికి విచ్చేసిన ఏ.ఎస్.పి విఠలేశ్వరకు గిరిజన సాంప్రదాయ పద్దతిలో ఆయనను గ్రామంలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా మహిమలను గూర్చి అనేక అంశాలు గూర్చి వివరించారు. అనంతరం ఆయనను సత్యసాయి సేవకులు దుశ్శాలువతో సన్మానించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయనతోపాటు అన్నంనాయుడు, వాబ జగన్,రింపి బైరాగి, కోనంగి జోగారావు, వాబ రామారావు, నేలబొంతు రవికుమార్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియులను అణగదొక్కితే సహించేది లేదు

ప్రధాన పార్టీలకు అల్టీమేటం

విశాలాంధ్ర-సోంపేట : జిల్లాలో అధిక జనాభా కలిగియున్న అగ్నికుల క్షత్రియులకు ప్రధాన రాజకీయ పార్టీలు రాజకీయంగా సరైన గౌరవం కల్పించకుండా అణగదొక్కాలని ప్రయత్నిస్తే రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని ఆ సామాజిక వర్గ నేతలు హెచ్చరించారు. ఈ మేరకు సోంపేటలో జిల్లా అధ్యక్షుడు గౌరకల వసంతరావు, ప్రధాన కార్యదర్శి పులకల శ్రీరాములు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో ప్రధాన సామాజికవర్గంగా లక్షలాది ఓటర్లును కలిగియున్న అగ్నికుల క్షత్రియ సామాజికవర్గానికి గత కొంత కాలంగా రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీలు తమ సామాజికవర్గానికి తగిన గుర్తింపునిచ్చి రానున్న ఎన్నికల్లో రాజకీయంగా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో రెండు శాసనసభ స్థానాలను, ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని ఎంపీపీ, జెడ్పీటీసీ ఇతర నామినేటెడ్ పదవులు తమ పార్టీలో కొనసాగుతున్న నాయకులకు తగు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లో అగ్నికుల క్షత్రియులకు సామాజిక భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నికులక్షత్రియ సామాజిక వర్గీయులు జుత్తు తాతారావు, దున్న ప్రసాద్, విజయ్‌కుమార్, దుమ్ము లక్ష్మణరావు, సాలిన చంద్రశేఖర్, గౌరకల లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొమనాపల్లి వీధి రోడ్డు ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు : కొమ్మనాపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా చెరువులు తలపించే విధంగా రహదారులు మారాయి. అనేక దఫాలుగా ఆ గ్రామ సర్పంచ్ కనును సీతారాంతో పాటు గ్రామస్తులు కలిసి పలువురు నేతల దృష్టికి తీసుకెళ్లి ఫలితం లేకుండాపోయింది. చివరకు శుక్రవారం ఆ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ స్వయంగా పరిశీలించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కోటబొమ్మాళి మండలం దంతవరకు వయా జమచక్రం మీదుగా రహదారికి నిధులు మంజూరైనందున త్వరలో రహదారి పనులు జరుగుతాయని, ఆ సమయంలో ఇక్కడు పూర్తిస్థాయిలో ఈ సమస్యను పరిష్కరిస్తామని ఇంజనీరింగ్ అధికారులు శాసనసభ్యులకు వివరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-పలాస : పలాస కొండమ్మతల్లి ఆటో డ్రైవర్ల యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. పలాస కాశీబుగ్గ మున్సిపల్ 19వ వార్డు వైసీపీ నాయకులు శిష్టు గోపి అధ్యక్షులు జరిగిన కార్యవర్గంలో అధ్యక్షులుగా దుమ్ము రాజు, కార్యదర్శిగా కొనారి ఆది, ఉపాధ్యక్షులుగా బందావు షన్ముఖరావు, క్యాషియర్‌గా ఉప్పాడ వెంకటరమణ, ద్రోణ బెహరా, ఉప కార్యదర్శిగా బొంపల్లి సందీప్‌లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో బడగల బల్లయ్య, సింహాచలం, తోట సిమ్మయ్య, మార్పు చిన్నలు పాల్గొన్నారు.

గుండెపోటుతో పురోహితుడు మృతి

విశాలాంధ్ర-జలుమూరు : మండలం శ్రీముఖలింగం గ్రామానికి చెందిన గ్రామ పురోహితుడు బంకుపల్లి బుచ్చిబాబు శర్మ గుండెపోటుతో మృతి చెందారు. వివాదరహితుడు, మృదుస్వభావి బుచ్చిబాబు శర్మ హఠాత్మరణం తీరని లోటని పరిసర ప్రాంత ప్రజలు విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న శ్రీముఖ లింగేశ్వరాలయ ప్రధాన అర్చకులు నాయుదు రాజశేఖర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.

జెసిఐ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక జెసిఐ సమావేశాన్ని ఆదివారం రోటరీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించి ఆరవ సంస్థాపన చేపట్టారు. జె సి ఐ పూర్వ అధ్యక్షులు గోరు డిల్లేసు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జూన్ ప్రెసిడెంట్ జి ఎస్ ఎన్ వర్మ మాజీ జాతీయ ఉపాధ్యక్షురాలు పూసర్ల రజిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నూతన కార్యవర్గానికి బాధ్యతలను అప్పగించారు అధ్యక్షునిగా మాటూరు స్వరూప్ కుమార్ , కార్యదర్శిగా టీ షణ్ముఖరావు, కోశాధికారిగా బి శ్రావణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. జెసిఐ ద్వారా సమాజ హితం కోసం ఇప్పటికే చాలా అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కొత్త కార్యవర్గం ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు జరగాలని గోరు డిల్లేసు, అతిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన భారతి పాఠశాల కార్యదర్శి జోహార్ ఖాన్, జె సి ఐ కోఆర్డినేటర్ నవీన్‌కుమార్ సభ్యులు సురేష్, పవన్ ,చిన్ని ,ప్రేమ్ సాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

'ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల'లో ఉమాకవి పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-ఆమదాలవలస : తిరుపతి మహతి కళాక్షేత్రంలో శ్రీ శ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో శ్రీకాకుళం "సాహితీ చైతన్య కిరణాలు" అధ్యక్షులు డా.భోగెల ఉమామహేశ్వరరావు (ఉమాకవి) "బ్రహ్మోత్సవ కవి కిరణాలు" పేరిట శ్రీ వెంకటేశ్వరుని వైభవం పై రాసిన కవితా నీరాజనాల పుస్తకాన్ని శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా సాహితీ చైతన్యకిరణాలు అధ్యక్షులు పాలక దేవానంద్‌బీ 'శరత్కవి' డబ్బీరు వెంకట రమణమూర్తి, తుంబలి పట్టాభిరాం పట్నా యక్, తెప్పల కృష్ణమూర్తి, కడలి ప్రకాశరావు తదితర ప్రముఖ కవులు పాల్గొన్నారు.

చేయిచేయి కలుపుదాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మెళియాపుట్టి: చేయి చేయి కలుపుదామని మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేద్దామని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆదివారం మెళియాపుట్టి మండల కేంద్రంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో తిరుగుతూ గ్రామాల్లోని ప్రజలతో అనేక విషయాలను ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

శిష్టకరణ సంఘ నూతన అధ్యక్షునిగా 'సదాశివుని కృష్ణ'

విశాలాంధ్ర-నరసన్నపేట : మండల శిష్టకరణ సంఘం నూతన అధ్యక్షునిగా సదాశివుని కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో జరిగిన శిష్టకరణ సంఘ కార్యాలయంలో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శిగా అంపలాం వసంతకుమార్, కోశాధికారిగా ఎం.వి.జె.మోహన్‌రావు, ఉపాధ్యక్షులుగా రాజమహంతి గోవిందరాజులు, రఘుపాత్రుని శ్రీధర్(బుజ్జి), సహాయ కార్యదర్శులుగా రాజ మహంతి శ్రీనివాసరావు, చౌదరి సూర్యప్రకాశ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మహిళా కన్వీనర్లుగా రాజమహంతి శోభారాణి, నందిగాం లక్ష్మి, మండల శాఖ అధ్యక్షులుగా ఉర్లాం పార్వతీశ్వరరావు, కార్యదర్శిగా ఎస్.ప్రభాకరరావు ఎన్నికయ్యారు.

సంఘ సలహాదారులుగా సదాశివుని ప్రభాకర రావు, ఎపివి.రమణమూర్తి, ఉరిటి రాధాకృష్ణ, రాజమహంతి కాళిదాస్, సదాశివుని ఝాన్సీ శ్రీనివాసరావు, బెహరా రామ్మోహన్‌రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా డబ్బీరు సంతోష్, వెంకుమహంతి మధు, ఏరియా కోఆర్డినేటర్లుగా చౌదరి రవి, రఘుపాత్రుని చంటి, రఘుపాత్రుని వైకుంతరావు, ఉరిటి జగన్నాధరావు, పోలాకి ప్రభాకరరావు, డబ్బీరు వెంకటరమణ, బలివాడ రాము, డబ్బీరు రవి, సదాశివుని సింహాచలం, నందిగాం కృష్ణ, కొర్లాం మురళీ, రఘుపాత్రుని శ్రీనివాసరావు, ఉర్లాం కృష్ణమోహన్, ఉద్దండరావు రమణబాబులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు, సదాశివుని కృష్ణ మాట్లాడుతూ శిష్టకరణ సంఘ సేవలు గ్రామాల్లో మరింత విస్తరించాలని, ఇప్పటికే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ సమాజంలో ఆదర్శవంతమైన సంఘంగా గుర్తింపు రావాలని, నూతన కార్యవర్గం రెండేళ్ళు అధికారంలో వుంటుందని అధ్యక్షులు సదాశివుని కృష్ణ తెలిపారు.

పాతపట్నం టీడీపీలో ఏం జరుగుతోంది?

అధ్యక్షుని లేఖ భేఖాతరు
కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ఎంజిఆర్

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం పార్టీలో గత ఏడాది కాలంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఆ పార్టీ నిజమైన అభిమానుల్లో కలవరపెడుతున్నాయి. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జిగా మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ కొనసాగుతున్నారు నియోజకవర్గ బాద్యులే కె రాబోయే ఎన్నికల్లో పార్టీ టికెట్ వేస్తుందని సాధారణంగా ఆ పార్టీ శ్రేణులు భావిస్తారు. అయితే రానున్న ఎన్నికల్లో తను పాతపట్నం నుండి టీడీపీ తరపున పోటీ చేస్తాను. టికెట్ తనకే వస్తుందని ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు (ఏంజిఆర్) బహిరంగంగా చెప్పు కుంటూ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు.

అప్పుడప్పుడు టీడీపి అధినేత నారా చంద్రబాబు నాయుడును ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడును ఏంజిఆర్ కలుస్తున్నారు, ఫొటోలు దిగుతున్నారు. ఇంకాస్త ముందుకు సాగి నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, పాతపట్నం, మెళియపుట్టి మండలాల్లో ఎంజిఆర్ సేవాకార్యాలయాలు పేరుతో పార్టీ కార్యాలయా లను ఇప్పటికే ప్రారంభించారు. దీనితో టీడీపీ శ్రేణుల్లో రాజకీయ అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ నియోజకవర్గ ఇంచార్జిగా మీరుండి మీకు తెలియకుండా గ్రామాల పర్యటన, కార్యాలయాలు ప్రారంభించడమేమిటి? అని నియోజకవర్గ పార్టీ బాద్యులు కలమటపై అనుచరులు వత్తిడి తెస్తున్నారు. కాగా నియోజక వర్గంలో అధికార వైసీపీలో కొందరు నాయకులు, ఆ పార్టి ఎమ్మెల్యే రెడ్డి శాంతి లమధ్య వర్గ పోరు నడుస్తుంది. ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీ అయిన టీడీపీ ఏకతాటిపై వెళ్ళకుండా టికెట్ విషయంలో ఇలా బహిరంగంగా రగడ కు తవివ్వడంమంచిది కాదని టీడీపీ శ్రేయభిలాషులు చర్చించుకుంటున్నారు, పార్టీ అధిష్టానం పాతపట్నం నియోజకవర్గంపై దృష్టి సారించి పరిస్థితిని చక్క దిద్దాలని ఆ పార్టీ శ్రేయోభిలాషులు కోరుతున్నారు. తేదీ లేని లేఖతో వివాదం పార్టీ నియోజకవర్గ బాద్యులు అనుమతిలేకుండా ఏ నియోజకవర్గంలో నైన ఎవరూ కూడా పార్టీ కార్యక్రమాలు చేపట్టకూడదని ఆదేశిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు పేరుతో తేదీలేని ఓలేఖను పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కలమట వేంకట రమణ అనుచరులు స్థానిక వాట్సప్ గ్రూప్స్‌లో నాలుగు రోజులు క్రితం పోస్ట్ చేసారు సదరు లేఖపై ఎక్కడా తేదీ వేయలేదు దీనికి ప్రతిగా అలాంటిదేమి లేదు పార్టీ అభివృద్ధికిపాటు పడేవారికి ఆ నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అనుమతి అక్కర లేదని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుదు అన్నట్లు ఓ పోస్ట్ ను ఏంజిఆర్ అనుచరులు స్థానిక వాట్సఫ్ గ్రూప్స్‌లో పోస్ట్ చేశారు.

ఇలా ఆలేఖ నియోజక వర్గ టీడీపిలో మతింత వివాదాలకు దారి తీసింది. ఏదిఏమైనా పాతపట్నం టీడీపీలోని టికెట్ వర్గపోరును చక్కదిద్దవలసిన ఆవశ్యకత టీడీపీ అధిష్టానంపై ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

గ్రామాల్లో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

విశాలాంధ్ర-జలుమూరు : మా నమ్మకం నువ్వే జగనన్న అనే అవగాహన కార్యక్రమంలో అందవరం సచివాలయం, పర్లాం సచివాలయం, తిమడం సచివాలయం, సైరిగాం సచివాలయం, అల్లాడ సచివాలయం, చల్లావానిపేట సచివాలయం, గోటివాడ సచివాలయం, అక్కివలస గ్రామం, తలతరియ సచివాలయంలో మన ఎంపివి వాన గోపి గారు మండల కన్వీనర్ ధర్మాన జగన్ గారు, తిమడాం సర్పంచ్ నెలమల నాతి, వెలమల మురలీధర్, వైస్సార్సీపీ పార్టీ నాయకులు, రెగాన శ్యామ్, ఎంపీటీసీ ఆదిబబు, నదుపూరు గోవిందరావు, పెరుమాల తవిటీ నాయుడు, పిట్ట ప్రసాద్, సోషల్ మీడియాల కో కన్వీనర్ రేగానా హరేరామ, నావిరి పోతయ్య, మాజీ సర్పంచ్ మొయ్య సింహాచలం, వార్డ్ మెంబర్ నేతింటి కృష్ణ దామసింహాచలం, గంగు సన్యాసి బగ్గు రామారావు, వాలంటీర్ నేతింటి రమన, గృహ సారథులు బచ్చు లక్ష్మి కొల్లేటి రోహిణి, పొన్నన ముసలినాయుడు, అల్లాడ పీఏసీఎస్ డైరెక్టర్ నదుపూరు గోవిందరావు, పిట్టా ప్రసాద్, మాజీ సర్పంచ్ పెరుమాల తవిటినాయుడు తదితరులు ఉన్నారు.

పార్కింగ్ వాహనాలకు రక్షణ కల్పించండి

ఏపీ పట్టణ పౌర సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర-ఆమదాలవలస : శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ ఆమదాలవలసలో ప్రయాణికుల వాహనాలను నిలువు చేయడానికి సాయి తరుణ్ పార్కింగ్ లోని వాహనాలకు సరైన రక్షణ కల్పించాలని ఏపీ పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ బొడ్డేపల్లి మోహనరావు, కో కన్వీనర్ బెండి నారాయణరావు రైల్వే ఉన్నతాధికారులను కోరారు. మార్కింగ్ చేసిన వాహనాలు ఆరుబయతు ఉండటంతో ఎండకు ఎండి వానకు తడిసి మరమ్మత్తులకు గురవుతున్నాయని వాహన దారులకు తీవ్ర నష్టం వాటిల్లు తుందని వారు ఆవేదన చెందారు. వాహనాల్లోని పెట్రోల్ ఆవిరైపోతుందని, అలాగే వాహనాలు రంగు వెలిసి పోయి మన్నిక తగ్గిపోతుందని వేలాది రూపాయలు వెచ్చించి కొన్న వాహనాలు అనతి కాలంలోనే పాడైపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన చెందారు. ఈ విష యాలను పార్కింగ్ కాంట్రాక్టర్ బెన్న ప్రసాదు కు కలిసిన సమైక్య నేతలు వివరించారు. పార్కింగ్ కాంట్రాక్టర్ రైల్వే ఉన్న తాధికారు లను కలిసి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తారు.

భజన బృందాన్ని సన్మానించిన రామాలయం భక్తులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు భజన కాలక్షేపం చేసిన భజన బృందానికి బోరుభద్ర శ్రీరామాలయం భక్తబృందం, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మూలపేట గ్రామానికి చెందిన జీరు నారం నాయుడు, నక్క రామ్మోహన్రావు, వడ్డీ తాండ్ర గ్రామానికి చెందిన శ్రీనివాసరావులకు సాలువలు, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రామాలయం భక్త బృందం బసకల సీతారాం, అప్పిని వెంకటేష్, పాపారావు, అప్పిని సన్యాసి తో పాటు పలువురు భక్తులు ఉన్నారు.

ఎమ్మెల్సీ నర్తు రామారావును అభినందించిన ఉపాధ్యాయ సిబ్బంది

విశాలాంధ్ర-కవిటి : శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల శాసన మండలికి ఎన్నికైన నర్తు రామారావుకు కొత్తపుట్టుగ గ్రామంలో ఆయన నివాసంవద్ద ఉపాధ్యాయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఆదివారం విశ్రాంత ఉపాధ్యాయులు బి మోహనరావు,ఆర్ గోపాల్ రెడ్డి,కరాపాడు ఉపాధ్యాయుడు సోమేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎం.జగన్నాథం ఎమ్మెల్సీ నర్తు రామారావు,మాజీ ఎంపీపీ నర్తు చామంతి దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వ్యాక్సిన్ల శీతలీకరణపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-జలుమూరు : వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా వ్యాక్సిన్ లను నిర్దేశించిన ఉష్ణోగ్రతలో మాత్రమే ఉంచాలని డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ లక్ష్మీ తులసి ఆదేశించారు. శనివారం జలుమూరు మండలం గొల్లపేట, చల్లవానిపేటలలో జరుగుతున్న సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను పర్యవేక్షించారు. గర్భిణీలకు ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ మాత్రలు తప్పక వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ వాన సురేష్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత సదస్సు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : శ్రీ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత సదస్సు స్థానికి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల వేదికగా కాకినాడ ఆదిత్య డిగ్రీ, సన్ డిగ్రీ, మహిళా కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రసంగిస్తూ మహిళలు ఉన్నత శిఖరాలుని అధిరోహించినప్పుడే దేశం అభివద్ధి చెందుతుందని, సిక్కోలు క్యాతి నలుమూలలకి చాటి చెప్పాలని అన్నారు. శ్రీ శ్రీ ఫౌండేషన్ ద్వారా ఇంటర్ పూర్వ విద్యార్థుల నుండి వారి ఆబ్జెక్టివ్ ఓల్డ్ బుక్స్ సేకరించి, ప్రభుత్వ కళాశాల్లో ఉచిత పంపిణీకి సహకరించిన బుక్ డోనార్స్ ని అభినందించారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా కే శ్రీరాములు మాట్లాడుతూ సేవా స్ఫూర్తితో పని చేస్తున్న శ్రీ శ్రీ ఫౌండేషన్ గణనీయం అని, శ్రీ శ్రీ ఫౌండేషన్ కార్యదర్శి న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ డా టి.మణికంత రావు కు గౌరవ డాక్టరేట్ రావటం అభినందనీయమని సత్కరించారు. శ్రీ శ్రీ చైర్మన్ చిందు శ్రీకాంత్, వైస్ చైర్మన్ బంటుపల్లి రాజశేఖర్, డా.మోహనరావు, లయన్స్ క్లబ్ రౌతు శ్రీనివాసరావు, కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే శివశంకర్, సమాజ విశ్లేషకులు డా.మంత్రి వెంకటస్వామి, ఆర్గనైజర్ మాదుగుల సత్యవాణి, నారాయణ విద్యాసంస్థలు ప్రిన్సిపాల్ జగన్నాధం, జిల్ ఫౌండేషన్ సాయి, హెల్పింగ్ హ్యాండ్స్ శ్రీధర్ ,ఆనలుగురు సుప్రజ, ఇండియన్ ఆర్మీ కాలింగ్ బివి రమణ, చెయ్ చెయ్ కల్పుదాం వినోద్, ఆపద్బాంధవ ఫౌండేషన్ చంద్రశేఖర్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పొందూరు : సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పొందూరు ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో చలివేంద్రియాన్ని ఏర్పాటు చేశారు . వేసవి తాకిడి కారణంగా ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు, మానవతా దృక్పథంతో స్థానిక సత్య సాయి సేవ సమితి కన్వీనర్ రాధాకృష్ణ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రయాన్ని స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవతా దృక్పథంతో తోటి మానవులను ఆదుకునేందుకు చలివేంద్రియాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థల ముందుకు వచ్చి ఇటువంటి చలివేంద్రియాలు మరిన్ని ఏర్పాటు చేయాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు పెనం తరుణయ్య శెట్టి, గుడ్ల సాయిరాజ్, పాలిశెట్టి సూర్యం, మీసాల విజయసాయి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.